నవతెలంగాణ

# ఫ్రెండ్లీ పోలీసింగ్ నేరస్తులతో కాదు..

- రాచకొండలో ఈ ఏడాది మొత్తం 33,084 కేసులు నమోదు
- 4 శాతం పెరిగిన నేరాలు
- 25,143 కేసులు క్లోజ్ చేసిన పోలీసులు
- దేశంలో మొదటిసారి మోట కొండూరు హత్య కేసులో 14 మందికి శిక్షలు
- క్విక్ రెస్పాన్స్, టెక్నాలజీతో క్రైమ్ రేట్ తగ్గించాం..
- 2024-25ఏడాది రాచకొండ వార్షిక నేర నివేదికను విడుదల చేసిన సీపీ డాక్టర్ సుధీర్‌బాబు



నవతెలంగాణ సిటీబ్యూరో/ హాయత్ నగర్/ఉప్పల్

గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది రాచకొండలో క్రైమ్ రేట్ 4 శాతం పెరిగింది. ఈ యేడాది మొత్తం 33,084 కేసులు నమోదుకాగా, 25,143 కేసులు పరిష్కరించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా 3 షిఫ్టుల్లో పెట్రోలింగ్ ఏర్పాటు చేశారు. సోమవారం నాగోల్‌లోని ఎస్‌వీఎం గ్రాండ్ హోటల్‌లో 2024-25ఏడాదికి సంబంధించిన రాచకొండ కమిషనరేట్ వార్షిక నేర నివేదికను సీపీ డాక్టర్ సుధీర్‌బాబు విడుదల చేశారు. కమిషనరేట్‌లో చోటుచేసుకున్న కిడ్నాప్‌లు, హత్యలు, లైంగిక దాడులతోపాటు సంచలనాత్మక కేసులను చేధించామని, ఈ ఏడాది మహిళల వేధింపుల కేసులు తగ్గాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు సీపీలు, జాయింట్ సీపీలు, డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, సీఐలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడారు. విజిబుల్ పోలీసింగ్, క్విక్ రెస్పాన్స్, టెక్నాలజీని ఉపయోగించి క్రైమ్ రేటును తగ్గించామని రాచకొండ సీపీ డాక్టర్ సుధీర్‌బాబు తెలిపారు.

**రాచకొండ కమిషనరేట్ విస్తీర్ణంలో చాలా పెద్దది**

రాచకొండ కమిషనరేట్ విస్తీర్ణంలో చాలా పెద్దదని, అందులో నగరంతో పాటు, పల్లెలు, పట్టణాలు, మున్సిపాలిటీలు,గ్రామ పంచాయతీల తో కలిసి ఉంటుదన్నారు. రాచకొండ పరిధిలో చోటుచేసుకున్న సంచలన కేసులను ఛేదించామని, పోలీస్ అధికారులు పక్కాగా సాక్ష్యాధారాలను సేకరించి కోర్టులో సమర్పించడంతో కరుడుగట్టిన నేరస్తులు, భూకబ్జాదారులకు జైలు శిక్షలు పడ్డాయన్నారు. హర్యానా, యూపీ, ఎంపీ, రాజస్తాన్ తోపాటు ఇతర రాష్ట్రాలకు చెందిన ముఠా సభ్యులను రాచకొండ పోలీసులు అరెస్టు చేశారన్నారు. దానికి తగ్గట్టుగా సిబ్బంది లేకున్నా ప్రధాన కేసుల్లో మాత్రం రాష్ట్ర చరిత్రలో గతంలో జరగని కేసుల్లో పురోగతి సాధించి కరుడుగట్టిన నేరస్తులకు జీవిత ఖైదు విధించడంతో పాటుగా రోడ్ ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నామన్నారు. ఈ ఏడాది మొత్తం 33వేల 84కేసులు రిపోర్ట్ అవ్వగా.11,440కేసులు నమోదయ్యాయి. రాష్ట్రంలో 25వేల 143 కేసులు లోక్ అదాలత్‌లో రాజీ అయ్యాయని, ప్రధాన కేసుల్లో 30 మంది నేరస్తులకు జీవిత ఖైదు కోర్టు విధించిందని గుర్తు చేశారు. 253డ్రగ్స్ కేసులు నమోదు అవ్వగా 88 కోట్ల 25 లక్షల రూపాయల గంజాయిని సీజ్ చేసి 521 నేరస్తులను అరెస్ట్ చేశామన్నారు. 16 కోట్ల రూపాయల విలువ గల అనుమతి లేని మద్యం సీజ్ చేశామన్నారు.సైబర్ క్రైమ్ బాధితులకు 22కోట్ల రూపాయల నగదు రికవరీ చేసినట్లు వెల్లడించారు.

**హత్య కేసుల్లో 160మందికి జీవిత ఖైదు**

గత ఏడాది కంటే నేరాల సంఖ్య కేవలం 4శాతం మాత్రమే పెరిగిందని వెల్లడించారు. మహిళలపై, చిన్నారులపై అఘాయిత్యాలు గత ఏడాది కంటే ఈ ఏడాది 9శాతం తగ్గిందన్నారు. డ్రగ్స్ కేసులు 253అవ్వగా 521మంది నేరస్తులను అరెస్ట్ చేశామని, 88కోట్ల రూపాయల 25లక్షలు సీజ్ చేశామన్నారు. మానవ అక్రమ రవాణా నుండి 33కేసులు అవ్వగా 61మందిని అరెస్ట్ చేశామని తెలిపారు. పేకాట ఆడుతున్న 236మంది పై కేసులు నమోదు చేయగా, 1486మందిని అరెస్ట్ చేశామన్నారు. వివిధ కేసులో 160 మందికి శిక్ష ఖరారైందన్నారు. 64శాతం మేర నిందితులకు శిక్ష విధించింది. గత ఏడాది కంటే 42శాతం సైబర్ క్రైమ్ నేరాలు పెరిగాయని, సీసీఎస్‌లో మొత్తం 354కేసులు నమోదయ్యాయన్నారు. 3కోట్ల, 63లక్షల, 87వేల, 895 రూపాయల నగదు సీజ్ చేసినట్లు తెలిపారు. గత ఏడాది కంటే రోడ్ ప్రమాదాలు 12శాతం తగ్గిందని, మొత్తం రాచకొండ లో 2,10,891కెమెరాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. 2,41,742 డయాల్ 100కాల్స్ వచ్చాయన్నారు. రూ. 88.25 కోట్ల డ్రగ్స్‌ను సిజ్ చేసామని, ఏడాది మొత్తం 521 డ్రగ్స్ నేరస్తులను అరెస్టు చేసామన్నారు. అందులో తెలంగాణలో 319, అంతరాష్ట్రానికి చెందిన 202 డ్రగ్స్ నిందితులను అరెస్టు చేసామని తెలిపారు. డ్రగ్స్ నిందితులపై 165 హిస్టరీ షీట్స్ ను ఓపెన్ చేశామన్నారు. 17 పేకాట స్థావరాలు, 5 వ్యభిచారం స్థావరాలు, ఒకటి బార్ క్లోజ్ చేసామన్నారు. రూ. 22 కోట్ల రూపాయలను సైబర్ బాధితులకు రిఫండ్ చేసామని, గేమింగ్ యాక్ట్ కింద 236కేసులు నమోదు చేసి, 1486మంది అరెస్ట్ చేసి 1కోటి రూపాయల సొమ్మును సీజ్ చేశామని స్పష్టం చేశారు. సైబర్ క్రైమ్ కేసులు 42.05 శాతం పెరుగుదల ఉందని, అందులో డిజిటల్ అరెస్టులు, ఏఐ ద్వారా మోసాలు చేస్తున్నారన్నారు. 2023లో 2562 కేసులు, 2024లో 4458కేసులు నమోదయ్యాయన్నారు. సైబర్ క్రైమ్ కేసులు కంట్రోల్ చేసేందుకు అవగహన కల్పిస్తున్నామన్నారు. సైబర్ క్రైమ్ కేసుల్లో 23.12కోట్ల డబ్బును బ్యాంకు ఖాతాల్లో ఫ్రీజ్ చేశామన్నారు. 21.94కోట్లు సైబర్ క్రైమ్ బాధితులకు అందజేశామన్నారు. సైబర్ నెరల్లో 53మంది విదేశీయులను అరెస్ట్ చేశామని తెలిపారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఈ యేడాది 15,692 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయగా, 102 మందికి జైలు శిక్ష విధించారన్నారు.

**రాచకొండ పోలీసులు అన్ని కమిషనరేట్స్ కంటే ముందున్నాం..**

రాచకొండ పోలీసులు అన్ని కమిషనరేట్స్ కంటే ముందున్నారని, సేవ కార్యక్రమాలు, ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని సీపీ తెలిపారు. విసుబుల్ పోలీసింగ్‌ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజల్లోకి వెళ్తూ వారి బాధలను పోలీసులు తెలుసుకుంటున్నారన్నారు. క్షేత్రస్థాయిలో నిఘావేయడంతోపాటు సైకిల్ ద్వారా గల్లీ గల్లీ గస్తీ కాస్తున్నారు. దాంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఇయర్ గడిచిందన్నారు. విజిబుల్ పోలీసింగ్, క్విక్ రెస్పాన్స్, టెక్నాలజీని ఉపయోగించి క్రైమ్ రేటు తగ్గించామని రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు.. 2024లో మొత్తం 33,084 కేసులు నమోదయ్యాయని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించామని, ఈ ఏడాది రాష్ట్రంలో అత్యధిక కేసులను పరిష్కరించిన కమిషనరేట్గా రాచకొండ నిలిచిందన్నారు.. మా పరిధిలో నమోదైన కేసుల్లో 30 మందికి జీవిత ఖైదు శిక్ష పడిందని, అందులోనూ అగ్రస్థానంలో నిలిచామన్నారు. సంచలనం సష్టించిన మోటకొండూరు పీఎస్ పరిధిలో 14 మంది నిందితులకు జీవిత ఖైదు పడిందని, ఇది దేశంలోనే మొదటిదన్నారు.

**మోహన్ బాబుకు నోటీసులు ఇస్తాం..**

హద్దు దాటే బౌన్సర్లపై తీవ్ర చర్యలు ఉంటాయని, భయానక వాతావరణాన్ని సష్టించడంతో పాటు ప్రజలను ఇబ్బందులకు గురిచేసి దురుసుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. సినీనటుడు మోహన్ బాబు కేసు దర్యాప్తు కొనసాగుతోందని, ఇది కోర్టు పరిధిలో ఉంద`న్నారు. హైకోర్టు మోహన్‌బాబుకు ఈనెల 24 వరకు గడువు ఇచ్చిందన్నారు. ఆ తర్వాత నోటీసులు ఇచ్చి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అని రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు.

Date: 24/12/2024, Edition: HYDERABAD MAIN, Page: 7
Source : https://epaper.navatelangana.com/

మన తెలంగాణ
అక్షరం పాక్షిగా ఇది ప్రజల పక్షం

# సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి

- రాచకొండలో 28,626 కేసులు
- 0.4 శాతం పెరిగిన నేరాలు
- 4,458 సైబర్ నేరాలు నమోదు
- 42.5 శాతం పెరిగిన సైబర్ నేరాలు
- యానువల్ రౌండప్‌లో వివరాలు వెల్లడించిన రాచకొండ సిపి సుధీర్‌బాబు

**మన తెలంగాణ/సిటీ బ్యూరో :** సైబర్ నేరాలు రోజు రోజుకు ఎక్కువ అవుతున్నాయని, వాటిపై ప్రత్యేకంగా దృష్టి సారించామని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు తెలిపారు. యానువల్ రౌండప్‌లో రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈఏడాది నమోదైన నేరాల వివరాలను సిపి సుధీర్‌బాబు వెల్లడించారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గత ఏడాది 27,586 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది అన్ని రకాల నేరాలు 28,626 కేసులు నమోదయ్యాయి. గత ఏడాది కంటే ఈ ఏడాది 0.4శాతం నేరాలు ఎక్కువగా నమోదయ్యాయి. నేరాల్లో హత్యలు గత ఏడాది 66 నమోదు కాగా, ఈ ఏడాది 73 నమోదయ్యాయి, ఇందులో 11శాతం ఎక్కువగా నమోదయ్యాయి. కిడ్నాప్‌లు, మైనర్ మిస్సింగ్‌లు గత ఏడాది 420 నమోదు కాగా, ఈ ఏడాది 463 నమోదయ్యాయి, ఇందులో 10శాతం ఎక్కువగా నేరాలు జరిగాయి. అత్యాచారం కేసులు గత ఏడాది 327 నమోదు కాగా, ఈ ఏడాది 384 కేసులు నమోదు చేశారు, ఈ కేసుల్లో 17శాతం ఎక్కువగా నమోదయ్యాయి. వరకట్న కేసులు గత ఏడాది 16నమోదు కాగా, ఈ ఏడాది 18, బాడీలీ అఫెన్స్ గత ఏడాది 20,592కాగా, ఈ ఏడాది 22,357 కేసులు నమోదయ్యాయి. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌పై జరిగిన అత్యాచరం కేసులో 24 గంటల్లో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఉద్యోగం వచ్చిందని స్నేహితుడికి పార్టీ ఇచ్చిన యువతి మద్యం తాగింది, ఇదే అదునుగా భావించిన నిందితుడు యువతి మద్యం మత్తులో ఉండగా తన స్నేహితుడిని హోటల్‌కు పిలిచి అత్యాచారం చేయించాడు. ఈ కేసులో పోలీసులు వేగంగా స్పందించిన నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు, హోటల్‌ను సీజ్ చేశారు. మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చైల్డ్ ట్రాఫికింగ్ ముఠాను పోలీసులు పట్టుకున్నారు. వేరే రాష్ట్రాలకు చెందిన పిల్లలను కొనుగోలు చేసి పిల్లలు లేని వారికి విక్రయిస్తున్నారు.ఈ విషయం తెలియడంతో మేడిపల్లి పోలీసులు దాడి చేసి ఆర్‌ఎంపి వైద్యురాలు, ఆమె సభ్యులను అరెస్టు చేశారు. ఈ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి, ఉత్తర భారత దేశానికి చెందిన పిల్లల తల్లిదండ్రుల నుంచి పిల్లలను కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. మహిళలు, యువతులు, బాలికలపై నేరాలు గత ఏడాది కంటే తగ్గి 2,893 నమోదు కాగా, పోక్సో కేసులు మాత్రం పెరిగాయి. గత ఏడాది పోక్సో కేసులు 317 నమోదు కాగా, ఈఏడాది 2,893 నమోదయ్యాయి. రాచకొండలో 253 డ్రగ్స్ కేసులు నమోదు చేసి 521మందిని అరెస్టు చేవారు. ఈ కేసుల్లో 88.25 కోట్ల రూపాయల డ్రగ్స్‌ను పోలీసులు సీజ్ చేశారు. హ్యూమన్ ట్రాఫికింగ్‌లో 33 కేసులు నమోదు చేసి 61మందిని అరెస్టు చేశారు. గేమింగ్ యాక్ట్‌లో 236మందిని అరెస్టు చేసి 1,486మందిని అరెస్టు చేసి కోటి రూపాయలను సీజ్ చేశారు. అన్ని రకాల నేరాల రికవరీ రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 66శాతం నమోదైంది. వివిధ నేరాలు చేసిన 160మందికి కోర్టు జైలు శిక్ష విధించింది, ఇందులో 64శాతం నమోదైంది.

**CHANGE OF NAMES**

I,PATEL JAYESH BHAI R/o. 4-3-706, F-408, ROYAL CROWN APTS, Nr. PRAGATHI COLLEGE, KOTI, HYD-500001, TS, Changed My Name As JAYESH KUMAR PATEL S/o.MAFATLAL PATEL.

MT-24-534




**– సైబర్ నేరాలు**

రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గత ఏడాది 2,562 నమోదు కాగా, ఈ ఏడాది 4,458 కేసులు నమోదయ్యాయి. కమిషనరేట్ పరిధిలో గత ఏడాది కంటే సైబర్ నేరాలు 42.5శాతం ఎక్కువ నేరాలు నమోదయ్యాయి. సైబర్ నేరాలు చేస్తున్న 53మంది విదేశీయులను రాచకొండ పోలీసులు అరెస్టు చేశారు. సైబర్ నేరాల్లో 23.12కోట్లు బ్యాంక్‌లో ఫ్రీజ్ చేశారు, సైబర్ నేరస్థుల చేతిలో మోసపోయిన బాధితులకు 21.94 కోట్లను తిరిగి ఇప్పించారు. పార్ట్‌టైం, పెట్టుబడుల పేరుతో మోసం చేసిన కేసులు 2,125 కేసులు నమోదు చేశారు, క్రిప్టో కరెన్సీ పేరుతో చేసిన నేరాలు 634 కేసులు నమోదు చేశారు. సోషల్ మీడియా, ఫిషింగ్, ఫేక్ కస్టమర్ కేర్, లోన్ యాప్, గిఫ్ట్, జాబ్ మోసం, డాటా చోరీ, ఓఎల్‌ఎక్స్ తదితర నేరాల్లో పోలీసులు కేసులు నమోదు చేశారు.

ఈనాడు
epaper.eenadu.net

# నేరాలు కొంత.. సైబర్ మోసాలు కొండంత



రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది నేరాలు పెరిగాయి. 2023తో పోలిస్తే సాధారణ నేరాలు 4 శాతం అధికంగా నమోదవ్వగా.. సైబర్ నేరాలు ఏకంగా 57 శాతం పెరగడం గమనార్హం. రాచకొండ కమిషనరేట్ వార్షిక నేర గణాంక నివేదిక- 2024ను కమిషనర్ సుధీర్‌బాబు సోమవారం నాగోల్‌లో విడుదల చేశారు.

- శిక్షల ఖరారులో దేశంలోనే అత్యుత్తమం
- రాచకొండ కమిషనరేట్ వార్షిక నేర గణాంక నివేదిక విడుదల

## మొత్తం నేరాలిలా..

| నేరం | 2023 | 2024 |
|---|---|---|
| సొత్తు కోసం హత్య | 5 | 5 |
| దోపిడీ | 8 | 4 |
| రాబరీ | 125 | 118 |
| ఇళ్లల్లో చోరీలు | 767 | 633 |
| వాహన చోరీలు | 1292 | 1086 |
| సాధారణ దొంగతనాలు | 1325 | 1310 |
| హత్యలు | 66 | 73 |
| అపహరణ | 420 | 463 |
| అత్యాచారం | 327 | 384 |
| వరకట్న మరణాలు | 16 | 18 |
| గృహహింస | 1582 | 1222 |
| లైంగిక వేధింపులు, పోక్సో | 1061 | 953 |

| | 2023 | 2024 |
|---|---|---|
| వరకట్నం కోసం హత్య | 6 | 3 |
| ఆత్మహత్యకు ప్రేరేపించడం | 52 | 61 |
| మహిళల హత్య | 12 | 19 |
| అపహరణ | 116 | 233 |




మాట్లాడుతున్న రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు. చిత్రంలో డీసీపీలు అరవింద్‌బాబు, ఇందిర, మురళీధర్, రమణారెడ్డి, నాగలక్ష్మి, రాజేశ్‌చంద్ర, పద్మజారెడ్డి తదితరులు

**అత్యధిక శిక్షలిక్కడే..:** దేశంలో శిక్షల ఖరారులో అత్యధిక సగటు సాధించిందని కమిషనర్ ప్రకటించారు. మొత్తం 160 కేసుల్లో శిక్షలు పడ్డాయి. 30 కేసుల్లో యావజ్జీవం పడడం విశేషం.




**57 శాతం పెరిగిన సైబర్ నేరాలు:** గతేడాదితో పోలిస్తే సైబర్ నేరాలు 57 శాతం పెరిగాయి. 2023లో 2562 కేసులు నమోదవ్వగా ఈ సారి 4458 రిజిస్టర్ అయ్యాయి. నేరస్థుల ఖాతాల్లోని రూ.23.12 కోట్లు ఫ్రీజ్ చేశారు. రూ.21.94 కోట్లు రిఫండ్ చేశారు. 53 మందిని అరెస్టు చేశారు.



**మహిళలపై తగ్గిన నేరాలు:** మహిళలపై నేరాలు సగటున 9 శాతం తగ్గాయి. 10,810 డెకాయ్ ఆపరేషన్లు చేసిన షీటీమ్స్.. 1092 పెట్టీ కేసులు నమోదు చేశారు.

**రూ.3 కోట్ల చలానా:** డ్రంకెన్ కేసుల్లో పట్టుబడ్డ 15692 మందికి రూ.3.42 కోట్ల చలానా విధించారు.



రాచకొండ పోలీసులు ఈ ఏడాది రూ.88 కోట్ల మత్తు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. 521 మందిని అరెస్టు చేశారు. మానవ అక్రమ రవాణా కేసుల్లో 34 మంది బాధితుల్ని రక్షించారు.



రాచకొండలో దోపిడీలు, దొంగతనాలు తదితర కేసుల్లో మొత్తం 23.59 కోట్ల సొత్తును కొట్టేయగా రూ.15.47 కోట్లు(66 శాతం) రికవరీ చేశారు. గతేడాదితో పోలిస్తే 5 శాతం అదనం.

## తగ్గిన రోడ్డు ప్రమాదాలు

కమిషనరేట్ పరిధిలో రహదారులు, ఔటర్ రింగురోడ్డు మీద రోడ్డు ప్రమాదాలు తగ్గాయి. గతేడాది కంటే ప్రమాదాలు 12.30 శాతం, మరణాలు 13.28 శాతం తగ్గినట్లు వివరించారు.




ఈనాడు- హైదరాబాద్

Date : 24/12/2024 EditionName : TELANGANA( HYDERABAD ) PageNo :

| రోడ్డు ప్రమాదాలు.. మృతుల సంఖ్య | | | |
|---|---|---|---|
| సంవత్సరం | ప్రమాదాలు | మృతులు | గాయపడ్డవారి సంఖ్య |
| 2023 | 3657 | 753 | 3,485 |
| 2024 | 3207 | 653 | 3,003 |

# నేరస్తులపై రాచకొండ ఉక్కుపాదం

## ఏడాదిలో పెరిగిన క్రైమ్‌రేట్ 4 శాతమే!

- నిరుడు కంటే 1,040 కేసులు ఎక్కువ నమోదు
- క్రిమినల్స్‌కు శిక్ష పడేలా చేయడంలో స్టేట్‌లోనే ఫస్ట్
- సగానికి తగ్గిన దారి దోపిడీలు
- 42 శాతం పెరిగిన సైబర్ నేరాలు
- 17 శాతం ఎక్కువగా అత్యాచారాలు
- వచ్చే ఏడాది కొత్త పోలీస్ స్టేషన్స్, డివిజన్స్
- 2024 వార్షిక నివేదిక విడుదల చేసిన సీపీ సుధీర్‌బాబు



ఏడాదిలో నమోదైన కేసుల వివరాలు

| జరిగిన నేరం | 2023లో | 2024 లో | క్రైమ్ రేట్ |
|---|---|---|---|
| డబ్బు కోసం హత్యలు | 5 | 5 | – |
| దారి దోపిడీలు | 8 | 4 | 50 శాతం తగ్గింది |
| దోపిడీలు | 125 | 118 | 6 శాతం తగ్గింది |
| దొంగతనాలు | 767 | 633 | 17 శాతం తగ్గింది |
| ఆటోమొబైల్ చోరీలు | 1,292 | 1,086 | 16 శాతం తగ్గింది |
| సాధారణ చోరీలు | 1,325 | 1,310 | 1 శాతం తగ్గింది |
| **భౌతిక దాడులకు సంబంధించి నేరాలు** | | | |
| గృహ హింస | 1,582 | 1,222 | 23 శాతం తగ్గింది |
| వేధింపులు, పోక్సో | 1,061 | 953 | 10 శాతం తగ్గింది |
| భౌతిక దాడులు | 20,592 | 22,357 | 9 శాతం పెరిగింది |
| హత్యలు | 66 | 73 | 11 శాతం పెరిగింది |
| అత్యాచారాలు | 327 | 384 | 17 శాతం పెరిగింది |
| వరకట్న హత్యలు | 16 | 18 | 13 శాతం పెరిగింది |
| కిడ్నాప్‌లు | 420 | 463 | 10 శాతం పెరిగింది |
| మొత్తం కేసులు | 27,586 | 28,626 | 4 శాతం పెరిగింది |

**హైదరాబాద్, వెలుగు:**

రాచకొండ కమిషనరేట్ పరిధిలో గతేడాదితో పోలిస్తే ఈసారి క్రైమ్‌రేట్ 4 శాతం మాత్రమే పెరిగిందని సీపీ సుధీర్‌బాబు వెల్లడించారు. ఎక్కడెక్కడ అఫెన్సెస్ జరుగుతున్నాయి? ఎక్కడ ఫోకస్ చేయాలి? ఇన్సిడెంట్ జరిగిన వెంటనే రెస్పాండ్ అవ్వడం వల్ల ఇది సాధ్యమైందన్నారు. నిరుడు 27,586 కేసులు నమోదు కాగా, ఈసారి 28, 626 కేసులు నమోదయ్యాయని చెప్పారు. అయితే, గతేడాది కంటే ఈ సంవత్సరం 42.5 శాతం అధికంగా సైబర్ క్రైమ్స్ నమోదయ్యాయని తెలిపారు. గతేడాది 2, 562 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 4,458 సైబర్ క్రైమ్ కేసులు రిపోర్టయ్యాయని చెప్పారు. 2024 సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదికను సోమవారం నాగోల్‌లోని ఎస్‌వీఎం గ్రాండ్ హోటల్‌లో సీపీ విడుదల చేశారు. అన్ని జోన్లు, డివిజన్లు, డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లతో కలిసి ఆయన వివరాలు వెల్లడించారు.

**నేరాల కట్టడి చేసేందుకు 'శక్తి'**

నేరం జరిగిన తర్వాత స్పందించడం కంటే క్రైమ్ జరగకముందే నియంత్రణకు చర్యలు చేపడుతున్నామని, అందులో భాగంగా తమ కమిషనరేట్ పరిధిలో శక్తి(వీ క్యూ టీ) పేరుతో వినూత్న కార్యాచరణ చేపట్టినట్లు సీపీ తెలిపారు. విజుబుల్ పోలీసింగ్, క్విక్ రెస్పాన్స్, టెక్నాలజీతో విజిబుల్ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వబోతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం సత్ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. అలాగే 2025 లో కొత్త పోలీస్ స్టేషన్స్, డివిజన్స్ ఏర్పాటు చేస్తామన్నారు.

**తగ్గిన వేధింపులు, పోక్సో కేసులు**

కమిషనరేట్ పరిధిలో లైంగికదాడులు 17 శాతం పెరిగాయని, వరకట్న హత్యలు 13 శాతం, హత్యలు 11 శాతం, కిడ్నాప్‌లు 10 శాతం, ఫిజికల్ అటాక్‌కు సంబంధించి 9 శాతం కేసులు ఎక్కువగా నమోదయ్యాయని చెప్పారు. ప్రాపర్టీ నేరాల్లో మాత్రం తగ్గుదలకనిపించిందన్నారు. దోపిడీలు, దొంగతనాలు, స్నాచింగ్‌లు గణనీయంగా తగ్గాయన్నారు. దారి దోపిడీలు 50 శాతం తగ్గగా, దోపిడీలు 6 శాతం, దొంగతనాలు 17శాతం, బైక్స్ చోరీలు ఒక శాతం తగ్గినట్లు పేర్కొన్నారు. మహిళలపై దాడుల కేసుల్లో గృహ హింస 23 శాతం, లైంగిక వేధింపులు, పోక్సో కేసులు 10 శాతం తగ్గాయన్నారు.

### ఆ మూడే ప్రధాన కారణాలు

"కమిషనరేట్ పరిధిలో క్రైమ్స్ తగ్గడానికి విజిబుల్ పోలీసింగ్, క్విక్ రెస్పాన్స్, డిజిటల్ టెక్నాలజీ ప్రధాన కారణాలు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా సరే నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్నాం. బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్‌తో విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్నాం. డయల్ 100కి వచ్చే కాల్స్‌కి వెంటనే స్పందిస్తున్నాం. సగటున 8 నిమిషాల్లోపు ఘటనా స్థలికి చేరుకుంటున్నాం. కేసుల డిటెక్షన్‌లో టెక్నాలజీని వినియోగిస్తున్నాం. సీసీటీవీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా అనేక కేసులను ఛేదించాం

– సీపీ సుధీర్‌బాబు, రాచకొండ

### వార్షిక నేర నివేదికలో ప్రధానాంశాలు

- 25,143 కేసులను కోర్టుల్లో విచారణకు తీసుకురావడంలో కమిషనరేట్ స్టేట్‌లోనే టాప్
- 160 కేసుల్లో నేరస్తులకు శిక్షలు..30 మందికి జీవిత ఖైదు..కన్విక్షన్‌లో కూడా రాష్ట్రంలో మొదటి స్థానం

### 165 మందిపై కొత్తగా హిస్టరీ షీట్స్ ఓపెన్

- డయల్–100కు 2,41,742 కాల్స్ రాగా.. ఘటనా స్థలానికి చేరుకున్న సగటు సమయం 8.37 నిమిషాలు
- డ్రగ్స్, గంజాయి కేసుల్లో రూ. 88.25 కోట్ల విలువైన మాదకద్రవ్యాలు స్వాధీనం.. 521 మంది అరెస్ట్
- గంజాయి–2,415 కిలోలు, హాష్ ఆయిల్ 23 లీటర్లు, ఎండీఎంఏ –278 గ్రాములు, ఓపీఎం 4.5 కిలోలు, హెరాయిన్ 524 గ్రాములు, పప్పీ స్ట్రా–95 కిలోలు, బ్యాంకాక్ గాంజా 145 గ్రాములు, మెఫెడ్రోన్–102 కిలోలు, అల్ప్రాజోలం 715 గ్రాములు సీజ్



# ఈ ఏడాది క్రైమ్ రేట్ 4% పెరిగింది

హైదరాబాద్, డిసెంబర్ 23 (పోలీస్ నిఘా) : మరికొద్ది రోజుల్లో 2024 ఏడాది పూర్తి కాబోతోంది. ఈ సంవత్సర కాలంలో రాష్ట్రంలో జరిగిన నేరాలు, కేసుల వివరాలకు సంబంధించి వార్షిక నేర నివేదిక 2024ను రాచకొండ సీపీ సుధీర్ బాబు మీడియా ముందు ఉంచారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ఈ ఏడాది మొత్తం 33,084 కేసులు నమోదు అయ్యాయని.. గత సంవత్సరంతో పోలిస్తే ఈసారి మొత్తం 4% క్రైమ్ పెరిగిందన్నారు. మహిళలపై నేరాలు 9% పెరిగాయన్నారు. 25,143 కేసులు క్లోజ్ చేసామని.. వివిధ కేసుల్లో 30 మందికి జీవిత ఖైదీ పడేలా చేశామని తెలిపారు. ఇది దేశంలో మొదటిసారన్నారు. మోట కొండూరు హత్య కేసులో 14 మందికి శిక్ష వేయించామన్నారు.

**పెరిగిన సైబర్ క్రైమ్ కేసులు..**

11,440 ఎఫ్ఐఆర్ కేసులు, 70,791 పిట్టి కేసులను లోకదాలత్ ద్వారా క్లోజ్ చేశామని చెప్పారు. డయల్ 100కు 2,41,742 కాల్స్ వచ్చాయన్నారు. అలాగే 88.25 కోట్ల డ్రగ్స్‌ను సీజ్ చేశామన్నారు. ఏడాది మొత్తం 521 డ్రగ్స్ నేరస్తులను అరెస్టు చేశామని... అందులో తెలంగాణలో 319, అంతరాష్ట్రానికి చెందిన 202 డ్రగ్స్ నిందితులను అరెస్టు చేశామని తెలిపారు. డ్రగ్స్ నిందితులపై

ఈ ఏడాది మొత్తం
33,084 కేసులు నమోదు

మహిళలపై 9% నేరాలు పెరిగాయి

పెరిగిన సైబర్ క్రైమ్ కేసులు..

సైబర్ బాధితులకు
రూ.22 కోట్ల రిఫండ్

రాచకొండ సీపీ సుధీర్ బాబు

వార్షిక నేర నివేదిక 2024ను
విడుదల చేసిన సీపీ

165 హిస్టరీ షీట్స్‌ను ఓపెన్ చేశామన్నారు. ఈ ఏడాది జరిగినటువంటి ఎలక్షన్స్‌లో 16 కోట్ల నగదును, మద్యాన్ని సీజ్ చేశామన్నారు. 17 పేకాట స్థావరాలు, 5 వ్యభిచారం స్థావరాలు, ఒకటి బార్ క్లోజ్ చేశామని వెల్లడించారు. 22 కోట్ల రూపాయలను సైబర్ బాధితులకు రిఫండ్ చేశామని తెలిపారు. గేమింగ్ యాక్ట్ కింద 236 కేసులు,



1486 మంది అరెస్ట్ చేసి 1 కోటి రూపాయల సొమ్మును సీజ్ చేశామన్నారు. సైబర్ క్రైమ్ ఎక్కువగా పెరుగుతున్నాయని.. డిజిటల్ అరెస్ట్, ఏఐ ద్వారా మోసాలు చేస్తున్నారన్నారు. సైబర్ క్రైమ్ కేసులు 42.05% శాతం పెరిగినట్లు సీపీ చెప్పుకొచ్చారు.

మిగతా 8లో

# ఈ ఏడాది క్రైమ్ రేట్ 4% పెరిగింది



(మొదటి పేజీ తరువాయి)

2023లో 2562 కేసులు నమోదు అవగా.. 2024 లో 4458 కేసులు నమోదు అయినట్లు తెలిపారు. సైబర్ క్రైమ్ కేసులు కంట్రోల్ చేసేందుకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. సైబర్ క్రైమ్ కేసుల్లో రూ.23.12 కోట్ల డబ్బును బ్యాంకు ఖాతాల్లో ఫ్రీజ్ చేశామన్నారు. రూ.21.94 కోట్లు సైబర్ క్రైమ్ బాధితులకు అందజేశామని చెప్పారు. సైబర్ నేరాల్లో 53 మంది విదేశీయులను అరెస్ట్ చేశామన్నారు. 2125 పార్ట్ టైం, ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు ఎక్కువయ్యాయన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది 15,692 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు అయ్యాయన్నారు. 102 మందికి జైలు శిక్ష పడగా.. 3 కోట్ల 42 లక్షల మందికి కోర్టు ఫైన్ విధించిందన్నారు.

### విసుబుల్ పోలీసింగ్ ఏర్పాటు

రాచకొండ పోలీసులు అన్ని కమిషనరేట్ల కంటే ముందున్నారన్నారు. సేవ కార్యక్రమాలు, ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. విసుబుల్ పోలీసింగ్‌ను ఏర్పాటు చేశామని.. ప్రజల్లోకి వెళ్తూ వాళ్ల బాధలను పోలీసులు తెలుసుకుంటున్నారన్నారు. మహిళా పోలీసులు విజబుల్ పోలీసింగ్‌లో పాల్గొంటున్నారన్నారు. సైకిల్ ద్వారా గల్లీ గల్లీ గస్తీ కాస్తున్నారని.. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఈ సంవత్సరం గడిచింది అని రాచకొండ సీపీ సుధీర్ బాబు వెల్లడించారు.